## ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్షలు

పాఠశాల ఎదుట ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు

పెనుబల్లి, ఏప్రిల్ 7: మండలంలోని గురుకుల ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని టేకులపల్లి, వీఎం బంజర ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు తమ పిల్లలను తీసుకొచ్చిన తల్లిదండ్రులు ఎండను సైతం లెక్క చేయకుండా పిల్లల కోసం పాఠశాలల ఎదుట ఎదురుచూశారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న ఫార్మసీ విద్యార్థులు

సత్తుపల్లి, ఏప్రిల్ 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కిష్టారంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జ్యోష్న మాట్లాడుతూ వ్యాయామం, యోగ, మెడిటేషన్, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవో వెంకటేష్, అధ్యాకురాలు గౌతమి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు

కల్లూరు : ఇఫ్తార్‌విందులో బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి, ఏప్రిల్ 7 : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కల్లూరులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, మండల నాయకులు పాల్గొన్నారు. స్థానిక షాదీఖానాలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చి ఉపవాసాన్ని విరమించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జిల్లా, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.ఇస్మాయిల్, షేక్ కమ్లీ, సయ్యద్ అలీ, కాటంనేని వెంకటేశ్వరరావు, హనీఫ్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ రవూఫ్, మేకల కృష్ణ, సయ్యద్ కమ్లీ, పుసులూరి శ్రీను, సీహెచ్ కిరణ్‌కుమార్, బుర్రి నర్సింహారావు, ఖమ్మంపాటి రమేష్ పాల్గొన్నారు.

## ఏలూరి శ్రీనివాసరావు దంపతులకు సన్మానం

మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 7: మండలంలోని టీఎన్‌జీవోస్ కాలనీలోని భ్రమరాంభిక సమేతా అమర రామలింగేశ్వరస్వామి, సీతారామ చంద్రస్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు ఆదివారం టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, పుష్పరాణి దంపతులకు సన్మానించారు. ఆలయ కమిటీ కన్వీనర్ కోన రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏలూరి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బాకాయిల విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తానన్నారు. కార్యక్రమంలో పోలవరపు వీరాంజనేయులు, కోలా రాంబాబు, మురళి, శ్రీను, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, వెంకటనర్సమ్మ, రాధ, కవిత, జ్ఞానాదేవి పాల్గొన్నారు.

## తండ్రికి దహన సంస్కారాలు చేసిన కూతుళ్లు

తండ్రికి దహన సంస్కారాలు నిర్వహిస్తున్న కుమార్తెలు

మధిర రూరల్, ఏప్రిల్ 7: మండలంలోని మాటూరుపేట గ్రామానికి చెందిన బొమ్మెర పెద్దవెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. మృతుడికి కుమారులు లేకపోవడంతో ఆయన ముగ్గురు కుమార్తెలు చిలువేరు పూర్ణమ్మ, పొరల లక్ష్మి, తిగుళ్ల జ్యోతిలు కర్మకాండలు నిర్వహించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

CHANGE OF NAME

★I,GOGGELA HANUMANTHA RAO (old name) R/o. H.No.5-99, 3 incline, Chunchupally,Kothagudem, Bhadradri Kothagudem Dist, Telangana, changed my name as MUPPIDI HANUMANTHA RAO (NEW NAME) S/o. MUPPIDI CHANDRAIAH
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

# ప్రైవేట్ ఆసుపత్రి తనిఖీ

ఖమ్మంలోని మయూరి ఆసుపత్రిలో తనిఖీలు చేస్తున్న వైద్యాధికారులు

ఖమ్మం సిటీ, మార్చి 7: నగరంలోని మయూరి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని డీఎంహెచ్‌వో డాక్టర్ బి.మాలతి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాయిల్స్, లోడెడ్ సిరంజిలను గుర్తించారు. స్పెషాలిటీ వైద్యసేవలకు ఒక్కటే థియేటర్ ఉండడాన్ని, వెయిటింగ్ రూమ్ లేకపోవడాన్ని, స్త్రీ-పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్లు లేకపోవడాన్ని, అవుట్ పేషెంట్ రిజిస్టర్ సరిగ్గా నిర్వహించకపోవడాన్ని, అనుమతి లేకుండా అబార్షన్లు చేయడాన్ని, ఈఎస్ఐ పర్మిషన్ సర్టిఫికెట్ లేకపోవడాన్ని తీవ్ర తప్పిదాలుగా వైద్యాధికారులు పరిగణించారు. ఆపరేషన్ థియేటర్‌ను సీజ్ చేశారు. నిర్వాహకులకు షోకాజ్ నోటీస్ ఇచ్చారు. తనిఖీల్లో డిప్యూటీ డెమో జి.సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారులకు రక్తదానం

రక్తదానం చేస్తున్న పెవిలియన్ వాకర్స్

ఖమ్మం సిటీ, మార్చి 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధి బాధిత చిన్నారుల కోసం ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఖమ్మం పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్ నిర్వహించింది. దాదాపు 50 మందికి పైగా వాకర్స్ సభ్యులు రక్తదానం చేశారు. వాకర్స్ ఇంటర్నేషనల్ 303 వరంగల్ జిల్లా గవర్నర్ ఎల్లాగౌడ్, ఖమ్మం పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు రాకం శ్యామ్‌బాబు, బుడిగెం శ్రీనివాస్, కొండమీద వెంకట్, అనిత, రవి, దామోదర్‌రెడ్డి, పూర్ణచందర్, కుమారస్వామి, భారతి, రామనాథం, శైలేంద్ర, విజయ్‌కుమార్, నర్సింహారావు, రవి, వెంకట్‌బాబు, మాధవి, పద్మ, రాణి, హేమలత, మంగ, రమ, సత్యవతి పాల్గొన్నారు.

## 'వినయ్‌ది ఆత్మహత్య కాదు.. హత్య'

ఖమ్మం, ఏప్రిల్ 7: ఉత్తరప్రదేశ్ నుంచి పొట్ట చేత పట్టుకుని ఖమ్మం వచ్చిన కార్మికుడు వినయ్.. మోహన్ సాయి ఫైనాన్స్ సంస్థ వేధింపుల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు. రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినయ్‌ది ఆత్మహత్య కాదని, దీనిని హత్య కేసుగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో ఫైనాన్స్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని, వీటి ఆగడాలు మితిమీరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హత్యానేరం కింద మోహన్ సాయి ఫైనాన్స్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రికవరీ ఏజెంట్ల పైన కేసు నమోదు చేయాలని, చనిపోయిన వినయ్ కుటుంబానికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

## శరవేగంగా టెన్త్ మూల్యాంకనం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 7: పదోతరగతి సమాధాన పత్రాల మూల్యాంకనం శరవేగంగా సాగుతున్నది. నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల కేంద్రంగా ఈ నెల 3న మూల్యాంకనం ప్రారంభమైంది. మొదటి రెండు రోజులు ఉపాధ్యాయులంతా హాజరుకాలేదు. దీంతో మూల్యాంకనం మందగించింది. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవడంతో ఉపాధ్యాయులంతా విధులకు హాజరయ్యారు. దీంతో ఆదివారం నాటికి వాల్యుయేషన్ ఊపందుకుంది. ఇతర జిల్లాలకంటే ఖమ్మంలోనే వేగంగా జరుగుతున్నదని డీఈవోను ఉన్నతాధికారులు అభినందించారు. జిల్లాకు 2.10 లక్షల సమాధాన పత్రాలు వచ్చాయి. వీటిలో అత్యధికంగా ఇంగ్లిష్ పేపర్లు 45,339 ఉన్నాయి. సోమవారం నాటికి ఫిజికల్ సైన్స్ (36,012 పేపర్లు), బయాలజీ (30,319 పేపర్లు), తెలుగు (30,265 పేపర్లు) వాల్యుయేషన్ ముగుస్తుందని స్పాట్ నిర్వాహకులు తెలిపారు. స్పాట్ ముగించేందుకు ఈ నెల 13వ తేదీ వరకు గడువు ఉంది.

## చంద్రాయపాలెం ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

మాట్లాడుతున్న పౌరహక్కుల సంఘం నాయకులు

సత్తుపల్లి, ఏప్రిల్ 7 : మండల పరిధిలోని బుగ్గపాడు పంచాయతీ చంద్రాయపాలెం ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని పౌరహక్కుల సంఘం నాయకులు గడ్డం లక్ష్మణ్, నారాయణ రావు, కూకలకుంట రవి అన్నారు. ఆదివారం చంద్రాయపాలెం వెళ్లి గిరిజనులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి గిరిజనులపై విరుచుకుపడడంతో భూ సమస్యలు వెనక్కుపోయి గిరిజనులు, పోలీసుల గొడవగా మారిందన్నారు. సమస్యను పరిష్కరించడానికి వెళ్లిన పోలీసులు గిరిజనులపై దాడి చేయడం అమానుషమన్నారు. ఇప్పటికైనా అధికారులు పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, 1000 ఎకరాల భూమిని ఆ గ్రామ ప్రజలకు సమానంగా పంచాలని, వన సంరక్షణ సమితులను రద్దు చేయాలన్నారు. గిరిజనులపై దాడిచేసిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బాలయ్య, ఉపేందర్, ఉదయ రాఘవేందర్, శ్రీనివాస్, దుర్గారెడ్డి, రమణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

# మోదీని ఓడిద్దాం.. దేశాన్ని రక్షిద్దాం

### ఆమ్ ఆద్మీ పార్టీ సామూహిక సత్యాగ్రహంలో నాయకులు

దీక్షలను ప్రారంభిస్తున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, ఏప్రిల్ 7: దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ వాతావరణాన్ని సృష్టిస్తున్న ప్రధాని మోదీని ఓడిద్దామని, దేశాన్ని రక్షిద్దామని ప్రజలకు వివిధ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఆధ్వర్యంలో నగరంలోని ధర్నాచౌక్ వద్ద ఆదివారం సాముహిక సత్యాగ్రహ దీక్షా శిబిరం జరిగింది. దీనిని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల ప్రకటన రాగానే కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడమనేది.. బీజేపీ కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. అప్రజాస్వామికంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ఇండియా కూటమిని ప్రజలు గెలిపించాలని కోరారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ.. ఆమ్ ఆద్మీ పార్టీ, కేజ్రీవాల్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే కేజ్రీవాల్‌పై కేంద్రం అక్రమ కేసు మోపి అరెస్ట్ చేసిందని ధ్వజమెత్తారు. కేజ్రీవాల్ విడుదలయ్యేంత వరకు, మోదీని గద్దె దించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకరావు, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తాటి వెంకటేశ్వరరావు పకూడా మాట్లాడారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గంధం పుల్లయ్య, ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సిద్దెల రాంబాబు, భద్రాద్రి జిల్లా కన్వీనర్ చరపా పాపారావు దొర పాల్గొన్నారు.

# మత్స్యకారుల మధ్య ఘర్షణ

### ఎనిమిది మందికి గాయాలు

గాయపడిన మత్స్యకారులు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 7: మండలంలోని కాకవాయిలో ఆదివారం మత్స్యకారుల మధ్య జరిగిన ఘర్షణలో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. కాకరవాయి మద్దులచెరువులో చేపలు పట్టే విషయం చర్చించుకునేందుకు గ్రామంలోని కనకదుర్గమ్మ గుడిలో మత్స్యసొసైటీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గత ఆరేళ్లుగా చేపల పెంపకం ద్వారా మత్స్యసొసైటీకి వచ్చిన ఆదాయం, ఖర్చుల విషయంలో మత్స్యకారుల మధ్య వాగ్వావాదం చోటుచేసుకున్నది. రాళ్లు, కర్రలతో కొట్టుకోవడంతో ఇరువర్గాలకు చెందిన ఎనమిది మందికి గాయాలయ్యాయి. గాయపడ్డ మండలి వెంకన్న, ఎల్లయ్య, గోపాల్, తవడబోయిన కృష్ణ, ఆగయ్య, మల్సూరు, సైదులును 108లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని ఎస్సై గిరిదర్‌రెడ్డి సందర్శించి ఘర్షణకు దారితీసిన కారణాలు తెలుసుకున్నారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఏడు ఉద్యోగాలు సాధించిన మాటూరు గ్రామ యువకుడు

ఉదయ్‌హసన్

మధిర రూరల్, ఏప్రిల్ 7: మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన రాయబారపు ఉదయ్ హసన్ ఏకంగా ఏడు కొలువులు సాధించాడు. ఉదయ్‌హసన్ తండ్రి నాగేశ్వరరావు ప్రైవేటు టీచర్, తల్లి సృజనకుమారి గృహిణి, చెల్లెలు లీనాప్రియ బీటెక్ ఫైనలియర్ చదువుతుంది. బాసరలో ట్రిపుల్ ఐటీ 2022 సంవత్సరంలో పూర్తిచేశాడు. హసన్ బ్యాంక్ కోచింగ్ కోసం హైదరాబాద్ వెళ్లాడు. 2024లో ఆర్ఆర్‌బీలో క్లర్క్ పీవోగా ఎంపిక కాగా, ఎస్‌బీఐలో పీవోగా, ఆర్‌బీఐ అసిస్టెంట్ పోస్టు, ఐబీపీ ఎస్లోక్లర్క్, కెనరా బ్యాంకులో పీవో పోస్టులకు ఎంపికయ్యాడు. ప్రస్తుతం వైజాగ్‌లో న్యూఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా చేస్తున్నాడు. ఉదయ్‌హసన్ మాట్లాడుతూ అన్నింటికి దరఖాస్తు చేసి ఏడు ఉద్యోగాలను సాధించానని, ప్రస్తుతం వైజాగ్‌లో ఎన్ఐఏసీఎస్‌లో జాబ్ చేస్తున్నాను. భవిష్యత్‌లో ఆర్‌బీఐలో గ్రేడ్ ఉద్యోగం సాధించాలని కోరిక ఉందని పేర్కొన్నాడు.

# భక్తరామదాసు కీర్తిని చాటుదాం

నూతన అధ్యక్షుడుతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గెల్లా జగన్ మోహన్‌రావు, పాలడుగు ప్రసాద్

కూసుమంచి (నేలకొండపల్లి), ఏప్రిల్ 7: భక్త రామదాసు కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పేందుకు నేలకొండపల్లి భక్తరామదాసు సర్వీస్ సొసైటీ పూర్తి స్థాయిలో పని చేస్తుందని వక్తలు అన్నారు. ఆదివారం నేలకొండపల్లిలో జరిగిన సర్వీస్ సొసైటీ పాలక మండలి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పొన్నగాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా తెలగొర్ల చినలింగస్వామి, ఉపాధ్యక్షులుగా గెల్లా వెంకటరమణ గుప్త, గంజికుంట్ల వెంకన్న, కొత్తా రమేశ్, యుగంధర్ భాస్కర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కేవీ చారి, వాసం లక్ష్మయ్య, దేవశెట్టి లక్ష్మణ్‌రావు, కోశాధికారిగా దండా వీరబాబు, ఉప కోశాధికారిగా పచ్చా తిరపతయ్య, సభ్యులుగా 14 మంది, కో-ఆప్షన్ సభ్యులుగా ముగ్గురిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారుడుగా గెల్లా జగన్‌మోహన్‌రావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, మచ్చా రఘుపతి, నెల్లూరి వీరబాబు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, యలమద్ది లెనిన్, కొర్లకుంట నాగేశ్వరరావు, భాస్కర్‌రావు, కోటేశ్వరరావు, సాధు రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

## గంగులబాబు, సత్యంకు పురస్కారాలు

సృజన సాఫల్య పురస్కారాలు అందుకోనున్న గంగులు బాబు, గాదె సత్యం

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 7 : ప్రతి ఏటా ప్రముఖులకు ఉగాది పర్వదినం పురస్కరించుకుని సృజన సాహితీ సమాఖ్య జీవన సాఫల్య పురస్కారాలు అందిస్తున్నట్లుగానే 2023-24 సంవత్సరానికి సత్తుపల్లికి చెందిన ప్రముఖులు గంగులుబాబు, గాదె సత్యంకు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఆదివారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వీరిద్దరి ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా వారి ఇళ్ల వద్దనే సోమవారం సాయంత్రం పురస్కారాలు అందించి గౌరవించనున్నట్లు సృజన నిర్వాహకులు గట్టె వాసు, రామకృష్ణ, ఆడమ్స్, నాగేశ్వరరావు, మధుసూదన్‌రాజు తెలిపారు.

## పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

వైరారూరల్, ఏప్రిల్ 7: వైరా మండల పరిధిలోని విప్పలమడక గ్రామం నెమలిరోడ్డులో ఉన్న 60వేల లీటర్ల సామర్థ్యం గల మంచి నీటి ట్యాంక్‌కు నీటిని సరఫరా చేసే పైప్‌లైన్ పగిలిపోయింది. గత 10రోజులుగా మిషన్ భగీరథ పథకం నుంచి మంచినీరు సరఫరా కావడం లేదు. ఈ పైప్‌లైన్ కాలర్ జాయింట్ వేసేందుకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి తాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేంసూరు, ఏప్రిల్ 7: వేసవి ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇందుప్రియాంక సూచించారు. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎండలో తిరగడం, విద్యార్థులు ఆడుకోవడం చేయకూడదన్నారు. తప్పని పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే ఎండ నుంచి రక్షణ పొందేందుకు గొడుగు, టోపీ, తలపాగా, సన్‌గ్లాసులు వంటివి ఉపయోగించాలని సూచించారు. తలనొప్పి, తల తిరగడం, చర్మం పొడిబారిపోవడం, అధికదాహం, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే సకాలంలో వైద్యులను సంప్రదించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంసూరు, ఏప్రిల్ 7: వేంసూరు సబ్‌స్టేషన్ పరిధిలోని ఎర్రగుంట, చౌడవరం గ్రామాల్లో సోమవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ అంకారావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## గడ్డివాము దగ్ధం

కొణిజర్ల, ఏప్రిల్ 7: మండల పరిధిలోని పల్లిపాడులో షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. పల్లిపాడుకు చెందిన బయ్యారపు నరసింహారావు గడ్డివాము షార్ట్‌సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఫైర్‌సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలు ఆర్పి వేశారు.

## ప్రైవేటు ఆస్పత్రిలో యువకుల వీరంగం

బోనకల్లు, ఏప్రిల్ 7: మండల కేంద్రంలోని మేఘశ్రీ ప్రైవేటు ఆస్పత్రిలో ఆదివారం కొందరు యువకులు ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి సిబ్బందిపై దాడి చేశారు. మండలంలో జరిగిన శుభకార్యానికి వచ్చిన ఆరుగురు యువకులు ఆస్పత్రికి వచ్చారు. వారిలో ఒకరి తలకు గాయమైందని, చికిత్స చేయమని అడిగారు. వైద్యం చేస్తుండగా సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించి ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి దాడికి దిగారని ఆస్పత్రి నిర్వాహకులు పేర్కొన్నారు. వీడియోలు తీస్తుండగా సిబ్బంది దగ్గర ఉన్న ఫోన్ లాక్కున్నారు. చుట్టుపక్కల వారు వచ్చేసరికి యువకులు ద్విచక్ర వాహనాలపై పరారయ్యారు. ఆస్పత్రి నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## వ్యక్తి ఆత్మహత్య

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 7: తిరుమలాయపాలెం ఇటుక బట్టీలో ఆదివారం కూలీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తిరుమలాయపాలెం ఇటుక బట్టీలో ఏపీలోని కృష్ణా జిల్లా తిరువూరుకు చెందిన తాళ్లూరి జమలయ్య, ధనమ్మ దంపతులు గత కొన్నేళ్లుగా కూలీ పనిచేసుకుంటూ ఇక్కడే ఉంటున్నారు. భార్యభర్తల మధ్య కుటుంబ తగాదాల నేపథ్యంలో జమలయ్య (58) పురుగుమందు తాగాడు. ప్రాణాపాయస్థితిలో ఉన్న జమలయ్యను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### సత్తుపల్లి మండలంలో .. మరో వ్యక్తి

సత్తుపల్లి, ఏప్రిల్ 7: కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని రేజర్లలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దేశిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(45) రేజర్ల ప్రధాన రహదారిపై కూల్‌డ్రింక్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో కుటుంబకలహాల కారణంగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. మృతుడికి భార్య వెంకటరమణ, కుమార్తె శిరీష ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## వడదెబ్బకు మేకల కాపరి మృతి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 7: వదదెబ్బ తగిలి తీవ్ర అస్వస్థకు గురై మేకల కాపరి మరణించిన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకున్నది. మండలంలోని ముత్యాలగూడెం గ్రామానికి చెందిన చిన్నబాబు (58) మేకలు కాసేందుకు వెళ్లి తీవ్ర అస్వస్థకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, పుచ్చకాయల కమలాకర్, మేదరమట్ల వెంకట రామనర్సయ్య, గ్రామస్తులు చిన్నబాబు మృతదేహాన్ని సందర్శించి, నివాళి అర్పించారు. చిన్నబాబు కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు.

## రక్తదానం శిబిరం విజయవంతం

సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

వైరాటౌన్, ఏప్రిల్ 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వైరాలో రక్తదానం శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధు విద్యాలయం విద్యార్థిని పాపగంటి అక్షర శిబిరాన్ని ప్రారంభించారు. తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం రక్తదానం చేశారు. గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, జీవీ రామన్, మాదినేని నాగరాణి, కంచర్ల వీణాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ స్టడీ సర్కిల్ ప్రారంభం

ఖమ్మం, ఏప్రిల్ 7: సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ స్టడీ సర్కిల్‌ను స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి. మనోహర్ రాజు ఆదివారం ప్రారంభించారు. రాయల రవికుమార్, టి.ఝాన్సీ, కొల్లేటి నాగేశ్వరరావు, ఎ.రామారావు, పుసులూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కూలీ మృతి

మధిర, ఏప్రిల్ 7: మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన కాకర్ల తిరుపతిరావు విద్యుదాఘాతంతో మృతిచెందిన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. మధిరలో ఓ అపార్ట్‌మెంట్ నిర్మాణంలో సుతారీ కూలీగా పనిచేస్తుండగా ఇసుకను ఎలక్ట్రానిక్ జల్లెడతో జల్లెడ పోస్తుండగా కరెంట్ షాక్ తగిలి మృతిచెందాడు. మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.